## క్లుప్తంగా

### నేటి నుంచి క్రీడా పోటీలు

భూపాలపల్లి అర్బన్: మండల స్థాయి పాఠశాలల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్ఐ)క్రీడా పోటీలను నేడు(మంగళవారం) నుంచి ఈ నెల 18 వరకు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి దేవానాయక్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భూపాలపల్లి మండలాన్ని అర్బన్, రూరల్‌గా విభజించినట్లు తెలిపారు. అండర్-14, 17 బాలబాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలను వేర్వేరుగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

### సన్మానం




భూపాలపల్లి అర్బన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న సాంఘికశాస్త్ర ఉపాధ్యాయురాలు నెలికంటి వసంత సోమవారం ఉద్యోగ విరమణ పొందారు. పాఠశాల ఆవరణంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీప్రసన్న అధ్యక్షత నిర్వహించిన పదవి విరమణ కార్యక్రమానికి ఎంఈఓ దేవానాయక్ ముఖ్య అతిథిగా హాజరై వసంతను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుభాకర్‌రెడ్డి, కిరణ్‌కుమార్, జిల్లా సోషల్‌ఫోరం అధ్యక్షుడు సతీష్, కార్యదర్శి రాంధన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు



చిట్యాల: ప్రముఖ ఇంజనీర్ భారతీయుల ప్రతిభను ప్రపంచానికి చాటిన భారతరత్న శ్రీ మోక్షగుండ విశ్వేశ్వరయ్య జయంతిని కాకతీయ హైస్కూల్ కరస్పాండెంట్ రాజీమహ్మద్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూలమాల వేశారు.

### నేత్రదానం



భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి పట్టణంలోని తోడేటి గోవర్ధన్ కుమారుడు శ్రావణ్ (26) సోమవారం తెల్లవారు ఉదయం గుండెపోటు మృతి చెందాడు. దీంతో మృతుడి తల్లిదండ్రులు తిరుమల-గోవర్ధన్ కుమారుడి నేత్రాలను దానం చేయడానికి ఒప్పుకున్నారు. దీంతో హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి సంబంధించిన వైద్యులు భూపాలపల్లిలో మృతుడి ఇంటి వద్ద నేత్రాలను తీసుకున్నారు.

### నివాళి



మొగుళ్లపల్లి: సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈ పంచాయితీ కంప్యూటర్‌గా విధులు నిర్వహిస్తున్న సోమిరెడ్డి రెండు నెలలుగా వేతనాలు రాకపోవడంతో మనస్తాపం చెంది రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో అతని ఆత్మకు శాంతి చేకురాలని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ సిబ్బంది సోమిరెడ్డి చిత్రపటానికి సోమవారం పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

### పశువులకు వ్యాధి నివారణ టీకాలు

కాటారం: మండలంలోని ధన్వాడ పశువైద్యశాల పరిధిలోని గుమ్మాళ్లపల్లి గ్రామంలో సోమవారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువైద్యులు, సిబ్బంది తెల్లజాతి పశువులకు లంపీ స్కిన్ డిసీజ్ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ధీరజ్, రమేశ్, వెటర్నరీ అసిస్టెంట్ తుంగల రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

### ఆర్టీసీ బస్సు సౌకర్యం

వాజేడు : కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం వరంగల్-1 డిపో నుంచి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించారు. మండల పరిధిలోని పేరూరు గ్రామంలో సోమవారం డిపో మేనేజర్ పుష్పాల అర్పిత, పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో బస్సు సర్వీస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎం అర్పిత మాట్లాడుతూ.. బస్ సర్వీస్ లేక పోవడంతో ఏజెన్సీ విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని. అలా కాకుండా ఉండేందుకు బస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# పారిశుద్ధ్యం అస్తవ్యస్తం



తిర్మలాపూర్ రోడ్డు వెంట పారుతున్న మురుగు



చల్లగరిగలోని ఎస్సీ కాలనీలో..

- ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు
- పట్టించుకోని అధికారులు

చిట్యాల: మండలంలోని తిర్మలాపూర్, చల్లగరిగ, చిట్యాల తదితర గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. నుంచి సైడ్ కాల్వలు సక్రమంగా లేకపోవడంతో ఇళ్లల్లో వాడిన వృథా నీరు అంతా రోడ్డు పైకి వచ్చి కంపుకొడుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షపు నీరు కాల్వల్లోకి చేరడంతో దోమలు విపరీతంగా పెరిగిపోయాయని వాపోతున్నారు. ఆర్అండ్‌బీ అధికారులను సైడ్ కాల్వలు నిర్మించాలని గతంలో వేడుకున్నా కనీసం పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండలంలోని గ్రామాల్లో సైడ్ కాల్వలు నిర్మించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని పాలకులను పలువురు



కొత్తపేటలో..

కోరుతున్నారు. చల్లగరిగలోని ఎస్సీ కాలనీలో పిచ్చి మొక్కలు పెరిగి దోమలకు అవాసంగా మారాయని గ్రామస్తులు తెలిపారు. గ్రామాల్లో సడ్‌కాల్వలు లేకపోవడం, పిచ్చి మొక్కలు పెరిగిపోడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దోమలు విపరీతంగా పెరిగి రోగాల బారిన పడి ఆస్పత్రుల పాలవుతున్నారు. ఇప్పటికైన అధికారులు, పాలకులు స్పందించి సైడ్‌కాల్వలు నిర్మించడంతో పాటు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### సైడ్ కాల్వలు నిర్మించాలి



మండలంలోని చాలా గ్రామాల్లో సైడ్ కాల్వలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మురుగు రోడ్డు పైకి రావడంతో దుర్వాసన వస్తోంది. సంబంధిత అధికారులు, ఎమ్మెల్యే పట్టించుకుని అన్ని గ్రామాలకు సైడ్ కాల్వలు నిర్మించాలి.

- దొడ్డె శంకర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

మొగుళ్లపల్లి: గ్రామాలను అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మండలంలోని బంగ్లాపల్లి గ్రామంలో ఎస్డీఎస్డీఎఫ్ నిధుల నుంచి రూ.57.50 లక్షలతో గ్రామం నుంచి వ్యవసాయ పొలాలకు వేళ్లే రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు పాల్గొన్నారు.

**పరామర్శ**

చిట్యాల: మండలంలోని తిర్మాలపూర్ గ్రామానికి చెందిన కనుకుంట్ల రాజమ్మ, బావుసింగ్‌పల్లి గ్రామానికి కోడేపాక నర్సయ్య, కలువల సంజీవ్, మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీకి చెందిన అరెపల్లి రమేశ్ ఇటీవల పలు కారణాలతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ, జిల్లా, మండల నాయకులు చిలుకల రాయకొమురు, దబ్బెట అనిల్, గడ్డం కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, మొలుగూరి కుమార్, గుర్రం నర్సయ్య, తదితరులు ఉన్నారు.



గణపురం: దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**రేగొండలో..**

మండలంలోని రేపాకపల్లి గ్రామానికి చెందిన గండు పోశాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మండల నాయకులు ఉన్నారు.

**విద్యార్థులకు దుస్తుల పంపిణీ**

గణపురం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య స్పోర్ట్స్ యూనిఫాంలను అందజేశారు. సోమవారం పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

### నేడు వాహనాల వేలం

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలకు నేడు(మగళవారం) ఉదయం పది గంటలకు స్టేషన్ పరిధిలో వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ ఎస్సై రబ్బాని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేలంలో పాల్గొనే వారు దరావత్తుగా 50 శాతం సొమ్మును ముందస్తుగా చెల్లించి, మిగిలిన సొమ్మును వాహనం పొందిన తరువాత అదే రోజు చెల్లించాలన్నారు. జీఎస్టీని కూడా చెల్లిచాల్సి ఉంటుందన్నారు.

### సెల్‌ఫోన్ అందజేత



సెల్‌ఫోన్ అందజేస్తున్న ఎస్సై అశోక్

మొగుళ్లపల్లి: భూపాలపల్లికి చెందిన హరీశ్ ఇటీవల మండల కేంద్రానికి వ్యక్తి గత పనిమీద వచ్చి సెల్‌ఫోన్ పాగోట్టుకున్నాడు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్సై అశోక్ ఆదేశాల మేరకు సీఈఐఆర్ పోర్టల్ ఆపరేటర్ జ్యోతి సెల్‌ఫోన్‌ను కనుగోన్నారు. బాధితుడికి ఎస్సై చేతుల మీదుగా సోమవారం సెల్‌ఫోన్ అప్పగించాడు.

### అప్రమత్తంగా ఉండాలి

టేకుమట్ల: చలివాగు, మానేరు పరివాహక ప్రాంత రైతులు, మత్స్యకారులు, ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దారు విజయలక్ష్మీ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మిడ్ మానేరు నుంచి లోయర్ మానేరు డ్యాంలోకి వరద నీరు చేరడంతో సోమవారం రాత్రి స్పిల్‌వే గేట్లు ఎత్తి సుమారు 4000క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారన్నాని తెలిపారు. గేట్లు ఎత్తడంతో చలివాగు, మానేరులో వరద ఉధృతి పెరుగుతందని అన్నారు.

## జాతి నిర్మాతలు ఉపాధ్యాయులు

హసన్‌పర్తి: జాతి నిర్మాతలు ఉపాధ్యాయులని గోపాలపురం స్టార్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.పూర్ణాచారి కొనియాడారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం చెంచుపల్లికి చెందిన దుస్స సుధాకర్, మొగుళ్లపల్లికి చెందిన దాసరి రాజేంద్రప్రసాద్‌తో పాటు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు పొందిన అబ్బోజు కిరణ్‌కుమార్‌ను గోపాలపురంలో ఆదివారం రాత్రి సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బిల్లా రఘునాథ్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు



సన్మానిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

బానోతు కృష్ణ, గడ్డం అనిల్‌కుమార్, కామిడి సతీష్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, కుసుమ వెంకటేశ్వర్లు, కుసుమ ఏకాంబ్రం, రఘు, సాంబయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు తీరని యూరియా కష్టాలు



క్యూలో నిలబడిన మహిళలు, రైతులు

చిట్యాల: రైతులకు యూరియా దొరకక అనేక కష్టాలు పడుతున్నారు. ఉదయం ఐదు గంటలకే షాపుల వద్దకు వెళ్లి క్యూలో నిలబడుతున్నారు. మహిళలు ఎండను సైతం లెక్కచేయకుండా ఒక్క బస్తా కోసం గంటల తరబడి ఉంటున్నారు. కాగా, మండలంలో సోమవారం పోలీస్‌ల సమక్షంలో ఏఓ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏడు వందల యూరియా బస్తాలను పంపిణీ చేశారు.

## డీడీ బాధ్యతలను లంబాడీలకు ఇవ్వొద్దు

- ఆదివాసీ జేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ సుమన్

ఏటూరునాగారం: ఏటూరునాగారం ట్రైబల్ వెల్ఫేర్ ఐటీడీఏ డీడీ పోస్టును లంబాడీ వర్గానికి చెందిన వ్యక్తులకు ఇస్తే సహించేది లేదని ఆదివాసీ జేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ దబ్బకట్ల సుమన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్(విద్యశాఖ) పోస్టును లంబాడీలకు ఇవ్వొద్దని ఐటీడీఏ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఏటూరునాగారం ఐటీడీఏ ఆవరణలో ఆదివాసీ మహిళ సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ చేలా శమంతకమణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ )చైర్మన్ దబ్బకట్ల సుమన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డీడీగా అర్హత కల్గిన ఆదివాసీలకే పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలక గంగా, రాధిక, మహాలక్ష్మీ, రవివర్మ, అంజిబాబు, ప్రాణేష్ పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మల్హర్: ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో జిల్లా ఏపెడమిక్ టీం సభ్యులు సోమవారం డ్రై డే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో దోమల నివారణ మందు పిచికారీ చేయించారు. మోడల్ స్కూల్, హాస్టల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. అలాగే వంటశాల, వాష్ రూమ్‌లను పరిశీలించి శానిటేషన్ చేయించారు. పిల్లలకు మోను ప్రకారం ఎప్పటికప్పుడు వేడి ఆహార పదార్థాలను పెట్టాలని, శుభ్రమైన తాగునీటి ఇవ్వాలన్నారు. పిల్లలకు వ్యాధులపై అవగాహన కల్పించి, హ్యాండ్ వాష్ ప్రాముఖ్యతను



దోమల నివారణ మందు పిచికారీ చేయిస్తున్న అధికారులు

వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏపెడమిక్ టీం రమేశ్ కుమార్, తలకోటి పరమేశ్వర్, సతీష్, కాపర్తి రాజు, ఊరుకొండ గోపి, హెల్త్ అసిస్టెంట్ హేమ్ సింగ్, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

- మండల విద్యాధికారి సుధాకర్

టేకుమట్ల: విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకుని, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మండల విద్యాధికారి చిదిరాల సుధాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్-14, అండర్-17 క్రీడలను ప్రారంభించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను మొగుళ్లపల్లి జోన్‌కు ఎంపిక చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడల వల్ల ఉద్యోగ నియామకాల్లో ప్రత్యేక కోటా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీలు పృధ్వీరాజ్, చాగంటి ఆనంద్, సుమత, అనిత, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**విద్యార్థులు క్రీడల్లోను రాణించాలి**

రేగొండ: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలని కొత్తపల్లిగోరి ఎస్సై సాకపురం దివ్య అన్నారు. సోమవారం కొత్తపల్లిగోరి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 69వ స్కూల్ గేమ్స్



టేకుమట్ల: టాస్ వేస్తున్న ఎంఈఓ సుధాకర్

ఫేడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి రోజు వారి జీవితంలో క్రీడలను భాగం చేసుకోవాలన్నారు. అనంతరం కాసేపు విద్యార్థులతో ఆటలాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజు, జిల్లా యువజన క్రీడల అధికారి రఘు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవీలత, చంద్రశేఖర్, పీఎస్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి జయపాల్, పీఈటీలు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్ల ముందస్తు అరెస్ట్

కాటారం: మండలంలోని పలువురు అంగన్‌వాడీ టీచర్లను సోమవారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ప్రీ ప్రైమరీ వ్యవస్థను రద్దు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలోని అంగన్‌వాడీ టీచర్ల సంఘం పిలుపునివ్వడంతో యూనిఫాంలో శిక్షణ కార్యక్రమానికి వెళ్తున్న అంగన్‌వాడీ టీచర్లను పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం వ్యక్తి గత పూచికత్తుపై మధ్యాహ్నం వదిలిపెట్టారు. కాగా, యూనియన్ ధర్నా, ఆందోళనకు సంబంధం లేకున్నా తమను పోలీసులు అరెస్ట్ చేయడం అమానుషం అని పలువురు టీచర్లు పేర్కొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ

భూపాలపల్లి రూరల్: హైదరాబాద్‌లోని నార్సింగ్‌లో ఓం కన్వెన్షన్‌లో ఈనెల 19 నుంచి 21 వరకు నిర్వహిస్తున్న ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో ప్రదర్శనను జిల్లాలోని ఫొటో గ్రాఫర్లు పాల్గొని విజయవంతం చేయాలని ఫొటో గ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రఘోత్తంరెడ్డి, మండల అధ్యక్షుడు కారుకూరి సతీశ్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జయశంకర్ సార్ విగ్రహం ఎదుట ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో ప్రదర్శనకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ ప్రదర్శన ఫొటో గ్రాఫర్లకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు రఫీ, నాయకులు శివ, రాకేశ్, పాషా, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

## మున్సిపల్ కార్యాలయం ముట్టడి

భూపాలపల్లి రూరల్: విద్యార్థులను బలవంతంగా మత మార్పిడికి ప్రయత్నిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయురాలు లీలా, మున్సిపల్ ఉద్యోగి టీపీఓ సునీల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. విశ్వ హిందూ పరిషత్, భజరంగ్‌దళ్ కార్యకర్తలు సోమవారం మున్సిపల్ కార్యాలయం ముట్టడికి ప్రయత్నించారు. ఈ సందర్భంగా పోలీసులు కార్యకర్తలను అదుపు చేశారు. అనంతరం విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు దేవ్‌రావ్, భజరంగ్‌దళ్ జిల్లా అధ్యక్షుడు శ్యాంలాల్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ బాలికల హాస్టల్ విద్యార్థులను టీపీఓ సునీల్ భార్య లీలా ప్రభుత్వ టీచర్ ఉద్యోగం చేస్తూనే పైఅధికారుల అనుమతులు లేకుండా విద్యార్థులను మోటివేషన్ తరగతుల పేరు చెప్పి తమ ఇంటికి పిలిపించుకొని క్రిస్టియన్ మత పరమైన ప్రార్థనలు చేపిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై ఎస్పీ, కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

## ఆసరా పింఛన్లు పెంచాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆసరా పెన్షన్లు పెంచాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఈమేరకు జిల్లాలోని మండల కేంద్రాల్లో ఉన్న తహసీల్దార్ కార్యాలయాలను పెన్షన్‌దారులతో కలిసి నాయకులు ముట్టడించా రు. ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వృద్ధులకు రూ.రెండు వేలు నుంచి రూ. నాలుగు వేలు, దివ్యాంగులకు రూ.నాలుగు వేల నుంచి రూ.ఆరు వేలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం తహసీల్దార్లకు వినతి పత్రాలు అందజేశారు.

- సాక్షి నెట్‌వర్క్




భూపాలపల్లి రూరల్: తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు



మల్హర్: తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు



మహదేవపూర్‌లో..



కొత్తపల్లిగోరిలో..



చిట్యాలలో..

### ఆలయ నిర్మాణానికి రూ.2లక్షల విరాళం



చెక్కు అందజేస్తున్న ఏలేటి శ్రీనివాస్

చిట్యాల: మండలంలోని ఏలేటిరామయ్యపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణం కోసం గ్రామానికి చెందిన ఏలేటి శ్రీనివాస్, నాగరాజ్‌లు, రూ.లక్ష 11వేలు, అలాగే కొత్తూరి వెంకటమ్మ-సమ్మిరెడ్డిలు రూ.లక్ష వేయ్యి రూపాయాలు విరాళం అందజేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు కసుకుల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు మర్రి నరేష్‌యాదవ్, బుర్రి తిరుపతి, ఏలేటి జైపాల్, వెంకన్న, కంచ కుమార్, పెద్దిరెడ్డి రాజు, తదితరులు పాల్గొన్నారు.